క్లుప్తంగా

సకల శుభాలకు నాంది ఉగాది



రాయచోటి అర్బన్ : సకల శుభాలకు నాంది ఉగాది అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. షడ్రుతువులు, షడ్రుచుల సమాహారం ఉగాది అని తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవితం అంటే సకల అనుభూతుల మిశ్రమమని, స్థితప్రజ్ఞత అలవర్చుకోవడమే వివేకి లక్షణమన్నారు. అదే ఉగాది సందేశమని తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రజలంతా సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కొరముట్ల ఉగాది శుభాకాంక్షలు



రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ వైభవంగా జరుపుకోవాలన్నారు. అలాగే నూతన విశ్వావసు నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ముస్లింలకు కొరముట్ల ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు జామియా మసీదులో ముస్లిం సోదరులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జామియా మసీదులో కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విభజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, అన్వర్ బాషా, ముజీబ్, కరిముల్లా, రౌఫ్, షేక్ మస్తాన్,ఇర్ఫాన్, మండల నాగేంద్ర, కొరెడ్డి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

గాలివీడు:మండల పరిధిలోని గోపనపల్లె గ్రామం కస్బాలో 150 కుటుంబాలకు చెందిన ముస్లింలకు రంజాన్ తోఫాను సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి ఏటా తన వంతు రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ రమణారెడ్డి, ఉప సర్పంచ్ చిన్న వెంకటరమణారెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, బాబ్జాన్, షఫీ, షాపీర్, బయ్యారెడ్డి, చెన్నారెడ్డి, అక్బర్, ఖాదర్ బాషా, ఖాదర్ వలీ, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు రంజాన్ కానుక

రాయచోటి అర్బన్ : పేద మైనార్టీ విద్యార్థులకు పట్టణానికి చెందిన ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శనివారం రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని పలు ఉర్దూ పాఠశాలలకు చెందిన 100 మంది పేద విద్యార్థులను ఎంపిక చేసి వారికి రూ.50వేల నగదును ట్రాన్స్‌కో ఏడీ చాంద్‌బాషా, దాత రహీంబేగ్ అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు షాహుల్ హమీద్, సిబాతుర్ రహిమాన్, కోశాధికారి మోహిబుల్లా, ఉపాధ్యక్షులు మహమ్మద్‌అలీ, ఇలియాస్, జాయింట్ సెక్రటరీ జాఫరుద్దీన్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాయచోటి జగదాంబసెంటర్ : కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్‌ను ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి ఆర్.క్రిష్ణయ్య ఆవిష్కరించారు. రాయచోటి పట్టణంలోని డీఐఈఓ కార్యాలయంలో శనివారం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు అమరేంద్రకుమార్, రమణయ్య, ఓజెల్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగసురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా వెంకటరెడ్డి



గాలివీడు : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా గాలివీడు మండలం గోపనపల్లెకి చెందిన నల్లాబత్తుని వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు సహకరించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్ జిల్లా సుదర్శన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



రాయచోటి టౌన్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి



రాజంపేట పట్టణంలో మైనర్ల డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తున్న టౌన్ సీఐ రాజా



వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్



నందలూరు : వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఏఎస్ఐ



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు

రాయచోటి టౌన్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రాయచోటి ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళలు శక్తి యాప్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే వాహనాలు డ్రైవింగ్ చేసేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు ఇతర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళల రక్షణ కోసం ఏపీ ప్రభుత్వం శక్తి యాప్‌ను నూతనంగా శ్రీకారం చుట్టిందన్నారు. ఆపద సమయాలలో 112కు డయల్ చేసి ఆపదల నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల అధినేత శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌కు తల్లిదండ్రులదే బాధ్యత

రాజంపేట : మైనర్ల డ్రైవింగ్‌కు తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని రాజంపేట టౌన్ సీఐ రాజా అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు వచ్చిన తరువాత తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వాలన్నారు. లేకుంటే తల్లిదండ్రులపై కేసులు పెడతామన్నారు.

ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

నందలూరు : ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని ఏఎస్ఐ మోసెస్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆటో డ్రైవర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ విధిగా యూనిఫామ్ ధరించి వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, పోలీసులు పాల్గొన్నారు.

మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

పుల్లంపేట : మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని పుల్లంపేట ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరం

ఓబులవారిపల్లె : సెల్‌ఫోన్ మాట్లాడుతూ కారు, స్కూటర్, లారీ ఇతర వాహనాలు నడపడం ప్రమాదకరమని రైల్వేకోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డులో రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి బైకు నడపాలన్నారు. ఇంటి నుంచి బయలుదేరి క్షేమంగా ప్రతి ఒక్కరూ ఇళ్లకు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు



సిద్దవటం:మాట్లాడుతున్న కడప 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి



నందలూరు:పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తున్న జడ్జి భార్గవి

కడప మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. విజయలక్ష్మి

సిద్దవటం : 18 ఏళ్ల లోపు చిన్న పిల్లలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కడప మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. విజయలక్ష్మి తెలిపారు. సిద్దవటంలోని బీసీ బాలికల వసతి గృహంలో శనివారం సాయంత్రం పోక్సో చట్టంపై మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలపై రోజు రోజుకు అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని వాటిని నిరోధించేందుకు సుప్రీంకోర్టు 2012 నవంబర్ 12వ తేదీన పోక్సో చట్టం ప్రవేశపెట్టిందన్నారు. ఫిర్యాదు చేస్తే కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని భయపడాల్సిన అవసం లేదన్నారు. ఒకసారి మాత్రమే జడ్జి ఎదుట కోర్టులో వాంగ్మూలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఇన్‌చార్జి ఎస్ఐ శివప్రసాద్, వసతి గృహం వార్డెన్ బి. లక్ష్మీదేవి, లోక్ అదాలత్ క్లర్కు మధు, హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్ రెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

నందలూరు : మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి శనివారం ప్రజలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆకుల సుబ్రమణ్యం, షేక్ మహమ్మద్ అలీ, గొబ్బిళ్ల సుబ్బరామయ్య, ముంగి మోహన్, నాయనపల్లి అనుదీప్,ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

సుండుపల్లె : మండల పరిధిలోని రాచంవాండ్లపల్లె సమీపంలో రాయచోటి ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన శ్రీరాములు అనే వ్యక్తి ఆక్రమించుకొని కంచె వేశాడని గ్రామస్తులు మండల తహసీల్దార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.

ప్రతి పల్లెలో సీసీ రోడ్ల నిర్మాణం

రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



పనులను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు : సీసీ రోడ్ల నిర్మాణంతో పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని పక్కీరారెడ్డిగారి పల్లెలో రూ.10 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు, చిలకలూరిపేటలో రూ.9 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు, అలాగే అరవీడు గ్రామం గాండ్లపల్లెలో రూ.9 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో అధిక నిధులు ఖర్చు చేసి ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాల రూపురేఖలు మారుస్తామన్నారు. నియోజకవర్గంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం గాండ్లపల్లె జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి నాడు నేడు పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రూ.23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేసేందుకు ప్రత్యేక కృషి చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రాయచోటి ప్రభుత్వాసుపత్రి వైద్యులు శనివారం స్టేట్ గెస్టహౌస్‌లో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు క్రిటికల్ కేర్ యూనిట్లు మంజూరు కాగా అందులో ఒకటి రాయచోటి పట్టణానికి మంజూరు చేయాలని మంత్రి చేసిన కృషి, పట్టుదల మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్‌కుమార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఆజాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



సిద్దవటం: ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : పట్టణంలోని రాజు హైస్కూల్‌లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పాఠశాల సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం మోహన్‌రెడ్డి ఉగాది విశిష్టతను తెలియజేశారు. లోయర్ సెక్షన్ ఇన్‌చార్జి హబీబ్, ప్రీ ప్రైమరి సెక్షన్ ఇన్‌చార్జి గుర్రంకొండ కృష్ణవేణి, ఉపాధ్యాయులు సోని, చందన, రాజేశ్వరి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్‌లో..

సిద్దవటం : మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురంలో ఉన్న ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్(ఎయిడెడ్)లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి. మధుసూదన్ తెలిపారు. ఉగాది వేడుకల సందర్భంగా ముగ్గుల పోటీని నిర్వహించామన్నారు. మొదటి బహుమతిని పాఠశాల పూర్వపు విద్యార్థి చీరాల సుబ్బరాయుడు పట్టు చీరను బహుమతిగా ఇచ్చారన్నారు. తెలుగు సంవత్సరం గురించి యు.పి. రాయుడు, పంచాంగ శ్రవణం గురించి తెలుగు ఉపాధ్యాయుడు పోలిరెడ్డి వివరించారని తెలిపారు పాఠశాల అధ్యక్షుడు ఎం.డి. ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో..

రాయచోటి జగదాంబసెంటర్ : బోస్‌నగర్‌లో ఉన్న నారాయణ స్కూల్‌లో శనివారం ముందస్తు రంజాన్, ఉగాది పర్వదిన వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల ఏజీఎం శంకర్‌రెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ ఖాదర్‌వలి మాట్లాడుతూ రంజాన్, ఉగాది పర్వదిన వేడుకలను జరుపుకోవడం ద్వారా విద్యార్థులలో పరమత సహనం పెంపొందుతుందని తెలిపారు. ఏఓ నరసింహులు, డీన్ యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్స్ సుగుణవేణి, నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కత్తిసాము పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



వత్తలూరు గోపిక



ఓలేటి శ్లోక

ఓబులవారిపల్లె : ఒరిస్సా రాష్ట్రం కటక్ నగరంలో నిర్వహిస్తున్న 26వ అండర్ 14 కత్తిసాము పోటీలలో మండల విద్యార్థులు వత్తలూరు గోపిక, ఓలేటి శ్లోక ప్రతిభ కనబరిచారు. కొర్లకుంట గ్రామానికి చెందిన వత్తలూరు గోపిక, ఓలేటి శ్లోక మంగంపేట ఏపీఎండీసీ పాఠశాలలో ఏడో తరగతి వరకు విద్యను అభ్యసించారు. అనంతరం తిరుపతి నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నారు. వీరికి కత్తిసాముపై మక్కువ ఉండటంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు.

సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



సర్పంచ్ ఈశ్వరయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : చిట్వేలి మండలం, చర్లపల్లె సర్పంచ్ పోలిశెట్టి ఈశ్వరయ్యను శనివారం మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నాయకులతో కలిసి పరామర్శించారు. గత కొద్దిరోజులుగా ఈశ్వరయ్య అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి కొరముట్ల అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిట్వేలి మండలం, పోలోపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవరాజు ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామాంజులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : మండల పరిధిలోని చిట్లూరుకు చెందిన సర్పంచ్ రామాంజులును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. రామాంజులు ఇటీవల ఓ చిన్న శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు విశ్వనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివశంకర్, రాచరాయుడు, భద్రయ్య, ఓబులేసు, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో అందరికీ మంచి జరగాలి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

నందలూరు : పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని తోటపాలెంలో నూతనంగా నిర్మించిన దర్గాలో మైనార్టీలు ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. రాబోయే రోజులలో హిందూ ముస్లింలు కలిసిమెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దాత డాక్టర్ రంప బలరాం రెడ్డి మృతి



ఓబులవారిపల్లె : ముక్కవారిపల్లి గ్రామానికి చెందిన దాత డాక్టర్ రంప బలరాంరెడ్డి (88) అనారోగ్యంతో మృతి చెందారు. ముక్కావారిపల్లి ఆరోగ్య కేంద్రానికి, టీటీడీ కల్యాణ మండపానికి ఉచితంగా తన సొంత భూమిని ఇవ్వడంతోపాటు ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా దశాబ్దాల కాలం నుంచి కృషి చేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కూడా వారు స్థలాన్ని దానం చేశారు. డాక్టర్ రంపా బలరాం రెడ్డి దానకర్ణుడిగా పేరు పొందారని ఆయన మృతిపై మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, టూరిజం డెవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు సోమవారం హైదరాబాదులోని జుబ్లీహిల్స్‌లో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నవమి ఉత్సవం.. అక్కడ ప్రత్యేకం

- నేటి నుంచి రాములోరి జయంతి ఉత్సవాలు ప్రారంభం
- 6న సీతారాముల కల్యాణం



బండ్రాళ్లవీధిలోని రామాలయంలో కొలువుదీరిన సీతారామలక్ష్మణులు

రాజంపేట టౌన్ : దేశ వ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో శ్రీరామనవమి రోజు నుంచి ఉత్సవాలు ప్రారంభం అవుతుంటాయి. అయితే రాజంపేట పట్టణంలోని బండ్రాళ్ల వీధిలో వెలసిన అతిపురాతనమైన సీతారాముల ఆలయంలో రాములోరి జయంతి ఉత్సవాలను అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఇక్కడ ఉగాది పర్వదినాన ఉత్సవాలు ప్రారంభమై శ్రీరామనవమి రోజు ముగుస్తాయి. దాదాపు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన బండ్రాళ్ల వీధిలోని రామాలయం రాజంపేట పట్టణంలో ఎంతో విశిష్టత సంతరించుకుంది. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఇక్కడ నిర్వహించే ఉత్సవాలను గర్భ జయంతి ఉత్సవాలు అని కూడా పిలుస్తారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఆలయ ధర్మకర్త గొబ్బూరు వెంకటసుబ్బయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలు : బండ్రాళ్లవీధిలో వెలసిన రామాలయంలో జరిగే రాములోరి ఉత్సవాల సందర్భంగా ప్రతినిత్యం సీతారాములు ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి రోజు వేకువ జాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరే సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. కాగా ఏప్రిల్ 6న శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

రంజాన్ ప్రార్థనలకు ఈద్గాలు ముస్తాబు



ముస్తాబైన బ్రాహ్మణపల్లె సమీపంలోని ఈద్గా

రాజంపేట టౌన్ : సామూహిక ప్రార్థనలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది. ముస్లింలు ఈనెల 31న సోమవారం నిర్వహించనున్న రంజాన్ పండుగ సందర్భం ప్రత్యేక ప్రార్థనలకు మండలంలోని ఈద్గాలు ముస్తాబయ్యాయి. పవిత్ర రంజాన్ మాసం ఆదివారంతో ముగియనుంది. 30 రోజుల పాటు కఠోర నియమ, నిష్టలతో ఉపవాసాలు ఉండి ఆధ్యాత్మికంగా గడిపిన ముస్లింలు సోమవారం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా పండుగ రోజు ఉదయమే ముస్లింలు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టనున్నందున ఆయా ఈద్గా కమిటీ ప్రతినిధులు గత కొన్ని రోజులుగా ఈద్గాలలో ప్రార్థనలు నిర్వహించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

పండుగకు సర్వం సిద్ధం

రంజాన్ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముస్లింలు సర్వం సిద్ధం చేసుకున్నారు. నెలవంక ఆదివారం కనిపించే అవకాశం ఉండటంతో సోమవారం రంజాన్ పండుగను ఘనంగా చేసుకోనున్నారు. అనేక మంది గత కొన్ని రోజుల ముందే రంజాన్ షాపింగ్ పూర్తి చేసుకున్నారు.

ఈద్గాలలో చేపట్టనున్న ప్రత్యేక ప్రార్థనల సమయాలు	
పట్టణంలోని పాత ఈద్గాలో	7:30
మన్నూరు ఈద్గాలో	7:30
బ్రాహ్మణపల్లె ఈద్గాలో	8:00
పోలి ద్వారకానగర్ ఈద్గాలో	8:30
పోలి అప్పారాజుపేట ఈద్గాలో	8:30
రహమతీయ మసీదులో	9:00